సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 22, అక్టోబర్ 2024 పేజీలు - 8

# సమాజాన్ని శాంతియుతంగా ఉంచడంలో పోలీసుల పాత్ర మరువలేనిది


## సమాజం కోసం ప్రాణాలు అర్పించడానికి వెనుకాడని సేవకుడు పోలీస్

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

సమాజాన్ని శాంతియుతంగా ఉంచడంలో పోలీసుల పాత్ర మరువలేనిదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఏ స్వార్థం లేకుండా సమాజం కోసం ప్రాణాలర్పించడానికైనా వెనకాడని సేవకుడు పోలీసు అని ఆయన కొనియాడారు. సోమవారం నల్గొండ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన పోలీసు అమర వీరుల సంస్మరణ(పోలీస్ ఫ్లాగ్ డే) దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం, సమాజ సేవ కోసం అమరులైన ప్రతి పోలీసు కుటుంబానికి తన సానుభూతిని తెలియజేశారు. పోలీసులు వారి జీవితాలను పణంగా పెట్టి ప్రజలకు రక్షణ కల్పిస్తారని, పోలీస్ స్టేషన్ అంటే భయపెట్టే కేంద్రం కాదని, బాధలను తీర్చే కేంద్రమని మంత్రి అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ఎందరో పోలీసులు వారి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టారని, నల్గొండ జిల్లాలో సుమారు 15 మంది పోలీసులు అమరులైనారని వారి కుటుంబాలకు తాను అండగా ఉంటానని, అమరలైన పోలీసు కుటుంబాలకు సహాయం చేయడం విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి తగు విధంగా ఆదుకుంటామన్నారు. అంతేకాక కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అమరుల పోలీస్ కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంత్రి ప్రకటించారు. అంతేకాక వారి పిల్లల ఉన్నత చదువులకు, ఖర్చులకు సైతం అండగా ఉంటానని తెలిపారు. అమరులైన పోలీసుల ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు. సమాజంలో ప్రతి ఒక్కరు పోలీసులను గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ దేశ సేవలో ప్రజల రక్షణకై శాంతిబద్రతలు కాపాడడంలో ప్రాణాలర్పించిన పోలీసులను స్మరిస్తూ వారికి నివాళులర్పించి వారి

మిగతా 2లో







# పోలీస్ గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశం





**నల్గొండ జిల్లా బ్యూరో**

మున్సిపల్ గ్రామ ప్రాంతాలలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి పీర్యాదులను స్వీకరించారు. అనంతరం వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజావాణి ఫిర్యాదులు జాప్యం లేకుండా పరిష్కరించాలని చెప్పారు. ఈ సోమవారం (63) ఫిర్యాదులు రాగా, సాధ్యమైనంతవరకు వాటిని జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులను తన దగ్గరకు పిలిపించుకొని అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. మరికొన్నిటి పరిష్కారం పై ఫిర్యాదుదారులకు స్పష్టతనిచ్చారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన చోట ధాన్యాన్ని, పత్తిని కొనుగోలు చేయటం వెంటనే ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. సామాజిక, ఆర్థిక సర్వేకు ఎన్యుమరేటర్లను వెంటనే గుర్తించాలని ఆదేశించారు. ఈ అన్ని అంశాలపై మరోసారి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందని, మండల ప్రత్యేక అధికారులు వారి మండలాలలో తనిఖీ నిర్వహించాలని చెప్పారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ.పూర్ణచంద్ర, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, జిల్లా అధికారులు ఉన్నారు.

# పది రోజుల్లో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులో నీళ్లు నింపుతాం

## రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

రాబోయే 10 రోజుల్లో బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టులో నీళ్ల నింపనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అలాగే కాలువల ద్వారా చెరువులు నింపేందుకుగాను ప్రభుత్వం ద్వారా కాలువల కోసం నిధులు మంజూరు చేయించినట్లు మంత్రి వెల్లడించారు. సోమవారం అయన నల్గొండ జిల్లా, నల్గొండ గ్రామీణ మండలం ఖాజీరామారంలో 20 లక్షల రూపాయల ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.. అంతేకాక గ్రామంలో నిర్మించనున్న ఎల్లవ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గతంలో ఖాజీరామారం గ్రామానికి బిటి రహదారి వేయించానని,

మిగతా 2లో



సూర్య



# ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

## రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : వరి ధాన్యాన్ని మార్కెట్ యార్డులలో పోసి 15 రోజులకు పైగా కావస్తున్న మార్కెట్లో ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని వెంటనే ప్రభుత్వం స్పందించి మార్కెట్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నేడు రైతుల ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం పోచంపల్లి పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డును సందర్శిస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ఇప్పటికే ధాన్యం తో పూర్తిగా నిండిపోయి మిగతా ధాన్యం పోయడానికి స్థలం లేదని, ఇప్పటికే పోసిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు .వెంటనే ప్రభుత్వం స్పందించి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని నేడు పోచంపల్లి పట్టణ కేంద్రంలో జరిగే ధర్నా కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మంచాల మధు, రైతులు ఉన్నారు.

# డా.పాండాల మహేశ్వర్‌కి అంతర్జాతీయ ఎక్స్ లెన్స్ అవార్డు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పాండాల మహేశ్వర్‌కి సాహిత్య రంగంలో చేస్తున్న సేవలకు గాను అంతర్జాతీయ ఎక్స్ లెన్స్ అవార్డు దక్కింది. ఆదివారము హైదరాబాదులోని బిర్లా ప్లానిటోరియంలో అవార్డు ప్రధానోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శారద ఎడ్యుకేషన్ సొసైటీ, స్మైలైవ్ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ పట్నం కమల మనోహర్, పసులేటి సురేంద్ర స్వామి ఈ అవార్డును ఆయనకు అందజేసి సత్కరించారు.

# సమాజాన్ని శాంతియుతంగా ఉంచడంలో పోలీసుల పాత్ర మరువలేనిది

(మొదటిపేజీ తరువాయి)

కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. శాంతి, భద్రతలను కాపాడటంలో అతి ముఖ్య పాత్ర పోషించేది పోలీస్ శాఖ అని, పరిపాలనలో పోలీసు వ్యవస్థ వెన్నెముక లాంటిదని అన్నారు. అభివృద్ధి పరిగెత్తాలంటే శాంతిభద్రతలు సవ్యంగా ఉండాలని చెప్పారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు రక్షణ కల్పిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటు ప్రాణాలు కోల్పోతున్న పోలీసులు గొప్పవారని అన్నారు. పోలీస్ వీధి నిర్వహణ కత్తి మీద సాములాంటిదని సమాజం అమరులైన పోలీసుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేదని, వారి సేవలకు అందరూ రుణపడి ఉండాలని అన్నారు. నల్గొండ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ చేస్తున్న కృషికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా 214 మంది పోలీస్‌లు చనిపోతే, తెలంగాణలో ఒకరు చనిపోయారని తెలిపారు. నల్గొండ జిల్లాలో 1991 నుండి 2024 వరకు 15 మంది పోలీసులు అమరులయ్యారని, ప్రాణాలు తెగించి పోరాడి ప్రాణాలు కాపాడే పోలీసులకు ఈ సందర్భంగా ఆయన వందనం సమర్పించి పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, అదనపు ఎస్పీ రాములు నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డీఎస్పీలు ,పోలీసు అధికారులు, పోలీసు అధికారుల సంఘం నాయకులు ,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ,పోలీసు అమరవీరుల కుటుంబాల సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విధి నిర్వహణలో అమరులైన 15 మంది పోలీసు కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా మంత్రి ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు.

# పది రోజుల్లో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులో నీళ్లు నింపుతాం

(మొదటిపేజీ తరువాయి)

సబ్ స్టేషన్ నిర్మించామని, ఇటీవల డి-39 కాలువను ప్రత్యేకంగా మిషన్లు ఏర్పాటు చేసి శుభ్రం చేయించినట్లు చెప్పారు. ఖాజీరామారం గ్రామంలో గత పది సంవత్సరాల్లో ఒక ఇల్లు కూడా కట్టలేదని మంత్రి పేర్కొంటూ, ఖాజీరామారం గ్రామానికి 50 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఒక్కొక్కటి 5 లక్షలు రూపాయలతో నిర్మించడం జరుగుతుందని ,తన నియోజకవర్గానికి 4000 ఇండ్లు మంజూరైనట్లు వెల్లడించారు.ఇల్లు లేని నిరుపేద ఉండకూడదు అన్నది తమ ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి మరో 20 లక్షల రూపాయలను తన ఎమ్మెల్యే నిధులనుండి మంజూరు చేస్తున్నానని, పై అంతస్తు నిర్మాణం చేయిస్తామని, ఇందులో స్వయం సహాయక మహిళా సంఘాలు సమావేశాలు నిర్వహించుకునేందుకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. త్వరలోనే స్వయం సహాయక మహిళా సంఘాలకు రుణాలు సైతం ఇవనున్నట్లు మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం ఎస్ఎల్బిసీ సొరంగం పనులను ముట్టుకోలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేసామని, 24 నెలల్లో ఎస్ఎల్ బిసీ సోరంగాన్ని పూర్తి చేయాలని తమ లక్ష్యం అని మంత్రి తెలిపారు. పది, పదిహేను రోజుల్లో బ్రాహ్మణ వెల్లేములలో నీరు నింపుతామని, కాలువల కోసం ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించినట్లు మంత్రి వెల్లడించారు. ఖాజీరామారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం భూమి చదును కోసం అవసరమైతే 5 నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు. ఖాజీరామారం రహదారికి మరో కోట్ బీటీ వేయిస్తామన్నారు. కోటి రూపాయలతో పావురాల గూడెం కు రహదారి మంజూరు చేయడం జరిగిందని, పంచాయతీ రాజ్ రోడ్లకు పంచాయతీరాజ్ మంత్రితో మాట్లాడి 15 కోట్ల రూపాయలు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. ఖాజీ రామారం పాఠశాలకు నెలరోజుల్లో మరమ్మతులు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఖాజీరామారం పాఠశాలను మోడల్ పాఠశాలగా తీర్చిదిద్దుతామని చెప్పారు. గ్రామానికి అంబేద్కర్ విగ్రహాన్ని మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామ మాజీ సర్పంచ్ షబ్బీర్ బాబా మాట్లాడుతూ గ్రామానికి రోడ్డుతో పాటు, ఎస్ సి కమ్యూనిటీ హాల్, మంజూరు చేయాలని, గ్రామంలోని ఇళ్ళపై 11 కేవీ సబ్ స్టేషన్ వైర్లు పోతున్నందున వాటిని మార్చాలని ,విద్యుత్తు బ్రేకర్ మంజూరు చేయాలని కోరారు. నల్గొండ ఇన్చార్జి ఆర్డీవో శ్రీదేవి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, ఆర్ అండ్ బీ ఎస్ ఈ సత్యనారాయణ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు ,మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ ఎంపీపీ నారాయణరెడ్డి, గ్రామ ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# జరుపుల తండాను సందర్శించిన సివిల్ సర్వీస్ ప్రొబిషనరీ అధికారుల బృందం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం జరుపుల తండా గ్రామపంచాయతీని ఈరోజు సివిల్ సర్వీస్ ప్రొబిషనరీ అధికారుల బృందం గ్రామానికి వచ్చినట్లు ఎంపీడీవో పి.సునంద తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునంద, ఏపీవో విజయలక్ష్మి, మండల అధికారులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.



# రామకృష్ణాపురంలో విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి



భువనగిరిరూరల్, మేజర్ న్యూస్ ః మండల పరిదిలోని రామకృష్ణాపురంలోని బండ కృష్ణ వ్యవసాయ బావి వద్ద తన పాడిగేదె గడ్డిమేస్తు ప్రమాద వశాత్తు పక్కనే ఉన్న ట్రాన్‌ఫార్మర్‌కు ఉన్న వైర్ తగిలి పాడిగెద అక్కడికక్కడే మృతి చెందినది.మృతి చెందిన గేదె సుమారుగా 80వేల రూపాయాల నష్టం జరిగినదని తెల్పారు.ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# కళ్యాణ లక్ష్మి పేదలకు వరం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ నుంచి మజురైన ఒక్కొక్కరికి 100116 రూపాయల చొప్పున లబ్ధిదారులకు దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యేని మండల తహసీల్దార్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు పెళ్ళికి వరంగా మారిందన్నారు. అలాగే దేశంలోనే ఈ పథకం ఆదర్శంగా నిలిచిందన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి సహా నిధి నుంచి మంజూరైన 31 చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జయిని యాదగిరి రావు, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, మాజి ఎంపీపీ భవాని పవన్ కుమార్, మాజి జెడ్పిటిసి. హరి నాయక్, మాస భాస్కర్,చింతపల్లి మాజి సర్పంచ్ గిరి, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, సదానందం, గుండ్లపల్లి. నరసింహారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, కురుమేడు మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, సొసైటీ డైరెక్టర్ శ్రీను, ఖలీల్ బేగ్, కృష్ణ, అండేకార్ అశోక్, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పలువురు ప్రజప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలను తీర్చుతున్న చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు



భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి మున్సిపాల్ పరిదిలో ఉన్న ప్రజల అవసరాలను తీర్చడమే తన ధ్యేయం అని మున్సిల్ చైర్మన్ పోతంశేట్టి వెంకటేశ్వర్లు తెల్పారు.ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని 23వ వార్డు ఇందిరా నగర్‌లో ప్రజల నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఇంటి దగ్గర బోరును వేయించడం జరిగినదని.ఈ సందర్భంగా చైర్మన్ మాటలాడుతు "మన ఊరు-మన వార్డు"కార్యక్రమములో భాగంగా ఇక్కడికి వచ్చినప్పుడు ఇక్కడి ప్రజలు ఎదుర్కోంటున్న నీటి ఎద్దడిని ఇక్కడి ప్రజలు వివరించినప్పుడు తాను స్దానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకుపోతే వెంటనే స్పందించి ప్రజల అవసరాల మేరకు పురపాలక సంఘం నిధుల నుండి బోరును వేయాలని ఆదేశించడంతో బోరు వేయించడం జరిగినదని తెల్పారు.తాము ప్రజల అవసరాల మేరకే పనులు చేస్తామని తెల్పారు.ఈ కార్యక్రమములో మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్,వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్,మాజీ మున్సిపాల్ ఫ్లోర్ లీడర్ పోతంశేట్టి మంజుల,నాయకులు స్వామి,పరమేష్ తదితరులు పాల్గోన్నారు.

### రామన్నపేటలో నిర్మించ తలపెట్టిన

# సిమెంట్ కంపెనీ ఏర్పాటును వెంటనే రద్దు చేయాలి

### నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేటలో నిర్మించ తలపెట్టిన ఆధాని సిమెంట్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ చుట్టూ పక్కల గ్రామాల రైతులతో బిఆర్ఎస్ పార్టీ తరుపున పెద్ద ఎత్తున నిర్వహించిన ధర్నా కార్ర్యమానికి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రాణం పోయినా రామన్న పేటలో సిమెంట్ కంపెనీ ఏర్పాటు కానివ్వమని ఆయన అన్నారు. రామన్న పేటలో సిమెంటు కంపెనీ ఏర్పాటును అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, పరిస్థితులలోనూ సిమెంట్ కంపనీ ఏర్పాటు చేయనివ్వమని, 23వ తేదీన జరిగే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అన్ని వర్గాలు పాల్గొని కంపెనీ ఏర్పాటు అడ్డుకోవాలని, చిరుమర్తి లింగయ్య అన్నారు. స్థానిక ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి కంపెనీ ఏర్పాటు రద్దు చెప్పించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదానీతో కుమ్మక్కై లోపాయ కారిగా మరి చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని ఇక్కడ సిమెంట్ కంపెనీ ఏర్పాటుకుసహకరిస్తున్నారని, స్కిల్ డెవలప్మెంట్‌కు వంద కోట్ల రూపాయలు ఫండ్ ఇచ్చిన ఆదాని ముఖ్యమంత్రి స్కిల్‌కు ఎన్ని వందల కోట్ల రూపాయలు ఇచ్చారని, ఆయన అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు రైతు బంధు ఇచ్చి, పంటలకు భూములకు సాగునీరును ఇచ్చి చేయూత అందిస్తే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పెద రైతులను అనేక రకాలుగా ఇబ్బంది పెడుతుందని, రామన్నపేట మండలాన్ని మరో దామరచర్లగా మార్చవద్దని, ఇప్పటికే మూసితో వెనకపడి ఉన్న రామన్నపేటను సిమెంటు కంపెనీ ఏర్పాటు మరింత వెనుకపాటు పడేలా చేయవద్దని, కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మూసి సుందరీకరణ అంటూనే దాని ఆనవాళ్లు లేకుండా చేసే ప్రయత్నం చేస్తుందని, సిమెంటు కంపెనీ ఏర్పాటు వల్ల చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు కాలుష్య బారిన పడి అనేక రోగాలు వస్తాయాని, కాంగ్రెస్ ప్రభుత్వం సిమెంట్ కంపెనీ ఏర్పాటు రద్దు చేయకపోతే అవసరం అయితే కోర్టును ఆశ్రయించి పిటిషన్ దాఖలు చేస్తామని, చిరుమర్తి లింగయ్య అన్నారు. టిఆర్ఎస్ మండల కార్యదర్శి పోశబోయిన మల్లేశం, మాజీ ఎంపిపి నీల దయాకర్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గంభంపాటి శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బోక్క మాధవరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు, వేమవరం సుధీర్ బాబు, సాల్వేరు అశోక్, దోమల సతీష్, గోర్గె నర్సింహా, పున్న వెంకటేశం, ఎండీ అమీర్, మాజీ సర్పంచ్‌లు, మెట్టు మహేందర్ రెడ్డి, కోళ్ళ స్వామి, రేఖా యాదయ్య, నాయకులు బద్దుల రమేష్, జాడ సంతోష్, ఎస్.కే.చాంద్, కూనూరు ముత్తయ్య, బత్తల వేంకటేశం, మిర్యావ మల్లేశం, బోడ్డు అల్లయ్య, కూనూరు శ్రీనివాస్, బాలగోని శివ, బోడ్డపల్లి రాజు, పైళ్ళ ప్రతప్ రెడ్డి, ఆవుల నరేందర్, బండ శ్రీనివాస్ రెడ్డి, బుర్ర శ్రీశైలం, గుండాల రాంబాబు, అంతటి మల్లేశం పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన ఆదర్శ యూత్ సభ్యులు

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ఖిలానగర్ చెందిన తోటకూరి చంద్రయ్య ఆకస్మికంగా మృతి చెందారు ఖిలానగర్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో 22900 రూపాయల ఆర్థిక సాయం అందజేసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె లింగయ్య (పెద్దకుర్మ) బత్తిని దేవేందర్ దయ్యాలా వినోద్, ఎమ్మె కుమార్, ఎమ్మె శేఖర్, కౌడే కృష్ణ, ఎడవల్లి అనిల్, ఎమ్మె వెంకటేష్, ఎమ్మె నవీన్, పబ్బు శ్రీధర్ పాల్గొన్నారు.



### అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని

# రామన్నపేట పరిసరాలలో ఏర్పాటు చేయడానికి వీలు లేదు

### నూనె వెంకట్‌స్వామి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు




రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణంలో ప్రజా పోరాట సమితి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి రోడ్డుపైన బహిరంగ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూనె వెంకట్ స్వామి మాట్లాడారు. "అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అభివృద్ధికి కారకమని, ఉద్యోగాలు వస్తాయని చెప్పేటటువంటి అంశాలన్నీ కల్లబొల్లి కబుర్లేనని, రామన్నపేట చుట్టూరా వ్యవసాయ రంగంపై ఆధారపడి లక్షలాదిమంది ప్రజలందరూ జీవిస్తున్నారని, ఈ ఫ్యాక్టరీ వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతిని పంటపొలాలు దెబ్బతిని, మనిషితో పాటు పశుపక్షాదులు బ్రతకలేని పరిస్థితి వచ్చి, శ్వాసకోశ వ్యాధులతో మనుషులు కూడా తనువు చాలించేటటువంటి భయంకర పరిస్థితులు అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల వచ్చే దానికి అవకాశం ఉందని నూనె వెంకట్ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వరకల్ గోపాల్, కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ బొడ్డు శంకర్, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిల్లా వెంకటయ్య ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టు అంజయ్య యాదవ్, కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ కో కన్వీనర్ నన్నూరి శంకర్ రెడ్డి, పట్టేటి రాములు, మారగోని శ్రీనివాస్ గౌడ్, బొడ్డు కాడయ్య, గోగు రమేష్ యాదవ్, పాలకూరి రమేష్ గుప్తా, నరసింహ చారి, కంచి లక్ష్మయ్య, పోషబోయిన నరసింహ యాదవ్, బొడ్డు అంజయ్య యాదవ్ పాల్గొన్నారు.

# యాదవ సత్రానికి అన్ని విధాలుగా సహకరిస్తాం

### ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్టలో నిర్మించబోయే యాదవ సత్రం భవనానికి తమ వంతుగా అన్ని విధాలుగా సహకారం అందిస్తామని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం యాదగిరిగుట్టలో యాదవ సత్రం భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ కులస్తులకు అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందని అన్నారు. సత్రం నిర్మించడం అభినందనీయమని అన్నారు. సత్ర నిర్మాణానికి ప్రభుత్వపరంగా తనవంతుగా అన్ని విధాలుగా సహకరిస్తానని అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ యాదవులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని అన్నారు. గుట్టలో యాదవ సత్రం నిర్మాణం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా అఖిలభారత యాదవ సంఘం నాయకులు యాదగిరిగుట్ట యాదాద్రి యాదవ ట్రస్ట్ సత్రం నిర్మాణ కమిటీ సభ్యులు ప్రభుత్వం బీర్ల ఐలయ్య మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ లను ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాబురావు, లక్ష్మణ్ యాదవ్, రవీందర్, శ్రీనివాస్ యాదవ్, యశ్వంత్ యాదవ్, మనిష్ యాదవ్, విజయ్ యాదవ్, ప్రశాంత్ ట్రస్టు సభ్యులు జిల్లా అధ్యక్షులు రాష్ట్ర పదాధికారులు యాదవ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# స్ఫటిక లింగానికి హారతి ఇస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహెూమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 14,21,247.

# బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రం నుండి చాడ గ్రామానికి వెళ్లే రెండు కిలోమీటర్ల వరకు నిర్మాణం చేయబోయే బీటీ రోడ్డు పనులకు సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి మండల నాయకులు, కార్యకర్తలు, పెద్దఎతున్న స్వాగతం పలికారు.

# మంత్రిని కలిసిన ఆరోగ్య మిత్రాలు

మత్రిగూడ, మేజర్‌న్యూస్ : డాటా ఎంట్రీ ఆపరేటర్‌గా క్యాడర్ మార్చాలని ఆరోగ్య మిత్రాల ఔట్సోర్సింగ్ ఉద్యోగులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను సోమవారం ఆరోగ్య మిత్రాల రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య ఆధ్వర్యంలో మంత్రికి, ఆరోగ్యశ్రీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆర్ వి కర్ణన్ కి వారు వినతిపత్రం అందజేశారు. కొన్ని సంవత్సరాలుగా ఆరోగ్య మిత్రలో అవుట్సోర్సింగ్ విధానంలో ఉద్యోగాలను చేస్తూ ప్రభుత్వం తమకు క్యాడర్ చేంజ్ చేయాలని కొన్ని నెలల క్రితం ధర్నా నిర్వహించగా అప్పుడు ఆరోగ్య శాఖ మంత్రి వారికి కేడర్ మారుస్తానని మంత్రి ఇచ్చిన హామీ మేరకు వారు ఆయనను కలిశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు గిరి యాదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు భూపాల్, ప్రధాన కార్యదర్శి కుమార్ పాల్గొన్నారు.



### ట్రిబుల్ ఆర్ పై

# ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకున్న భూ నిర్వాసితుల సంఘం



వలిగొండ, మేజర్‌న్యూస్ : ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్‌ను మార్చాలని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు బహిరంగ మార్కెట్ విలువను ఆధారంగా మూడు రెట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ...ప్రజాభిప్రాయ సేకరణ ను మండల కేంద్రంలో చౌటుప్పల్ ఆర్డీవో సోమవారం నిర్వహించగా ప్రజాభిప్రాయ సేకరణను భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో అడ్డుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మద్దతు తెలియజేసి మాట్లాడుతూ ట్రిబుల్ ఆర్ దక్షిణ భాగంలో ప్రభుత్వం 40 కిలోమీటర్ల మేరకు రోడ్డు నిర్మాణం చేపడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని వలిగొండ, చౌటుప్పల్, భువనగిరి ప్రాంతాల్లో 28 కిలోమీటర్లకు పరిమితం చేయడం కార్పొరేట్ దివిస్ యాజమాన్యానికి తలొగ్గడమేనని అన్నారు ప్రభుత్వం 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు ఇతర ప్రాంతాల్లో భూములను కొనివ్వాలని బహిరంగ మార్కెట్ విలువను ఆధారం చేసుకొని రైతులకు మూడు రెట్ల నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేసారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను మారుస్తామని భూ నిర్వాసితులకు అండగా ఉంటామని చెప్పి నేడు రైతుల గోస పడుతున్న జిల్లా మంత్రి ఎమ్మెల్యేలు ప్రభుత్వం పై ఎందుకు ఒత్తిడి తేవడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు అండగా ఉంటారా ? కార్పొరేట్ అధిపతులకు అండగా వైపు చూస్తారా ?? తేల్చుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం నియోజకవర్గ నాయకులు దబ్బటి రాములు, నాగేల్లి దశరథ, సిపిఎం మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, మండల నాయకులు మెట్టు రవీందర్ రెడ్డి, గూడూరు నర్సింహా రెడ్డి, మాజీ ఎంపిటిసి గూడూరు లక్ష్మమ్మ, గాజుల ధనలక్ష్మి, జక్కుల మత్స్యగిరి, సోలిపురం మల్లారెడ్డి, బోగులు సుదర్శన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి రామకృష్ణారెడ్డి రైతులు పాల్గొన్నారు.

# దేవాలయాలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

### వనమైసమ్మ గుడి చైర్మన్ సిద్దగోని కృష్ణ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేవాలయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పోలేపల్లి రామ్‌నగర్‌కు చెందిన వనమైసమ్మ గుడి చైర్మన్ సిద్ధగోని కృష్ణ అన్నారు. కృష్ణ మాట్లాడుతూ దాతల సహకారంతో దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు ఆలయాన్ని దర్శించుకుని, పూజా కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన భక్తులకు సూచించారు. ఉన్న మైసమ్మ దేవాలయం అతి ప్రాచీనమైనదని, ప్రతిరోజు అమ్మవారిని దర్శించుకుని, పూజలు వాహన పూజలు భక్తులు నిర్వహిస్తుంటారని ఆయన అన్నారు. వచ్చిన భక్తులకు ఆలయంలో ఏర్పాటు చేశామని, తీర్థ ప్రసాదాలు అందజేస్తామని ఆయన తెలిపారు. త్వరలోనే ఆలయ కమిటీని ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. భక్తుల సహకారంతో గుడి దినదినము అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. వాహన పూజ కార్యక్రమంలో బాజ.పల్లి నిరంజన్ గౌడ్, కోటి, కృష్ణ, కుమార్, వారి స్నేహితులు ఉన్నారు.

# నిరుపేద కుటుంబంలో మెరిసిన ఆణిముత్యం

### కష్టపడి చదివి మెడిసిన్‌లో సీటు సాధించిన దంతాల అనూష

### దాతల సహాయార్థం తప్పని ఎదురుచూపులు





నూతనకల్, మేజర్‌న్యూస్ : నిరుపేద కుటుంబంలో జన్మించి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి కష్టపడి చదివి సరస్వతి పుత్రికగా పేరు తెచ్చుకొని ఇటీవల విడుదలైన నీట్ పరీక్ష ఫలితాలలో 433 మార్కులు సాధించి హైదరాబాదులోని నోవా మెడికల్ కాలేజీలో సీటు సంపాదించినా కూడా ఆమెకు గల కడు పేదరికంతో మెడికల్ కాలేజీలో కట్టవలసిన ఫీజు కోసం దాతల సహాయార్థం ఎదురుచూడక తప్పడం లేదు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన దంతాల యల్లయ్య ఉప్పలమ్మ దంపతులకు ముగ్గురు అమ్మాయిలు సంతానం కాగా వారిలో రెండవ అమ్మాయి అనూష. ఒకటి నుండి పదవ తరగతి వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రపహాడ్‌లో విద్యను అభ్యసించి,ఇంటర్ గురుకుల గర్ల్స్ కళాశాల ఖమ్మంలో చదివి, నీట్ పరీక్షలకు హాజరై ఇటీవల విడుదల చేసిన నీట్ పరీక్ష ఫలితాలలో మంచి ర్యాంక్ సాధించడంతోపాటు హైదరాబాదులోని నోవా మెడికల్ కాలేజీలో సీటు సంపాదించింది. కాగా కాలేజీలో చెల్లించవలసిన ఫీజు కూడా కట్టలేని పరిస్థితి అనూష తల్లిదండ్రులది కావడంతో దాతల సహాయార్థం ఎదురుచూస్తుంది. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆమె చదువుకు కావలసిన సహాయాన్ని అందించినట్లయితే ఎంబీబీఎస్ చదివి మంచి డాక్టరై ఎంతో మంది రోగులకు, పేదవారికి సేవ చేయాలనే దృక్పథంతో ఉన్నా నని,కావున నా ఆర్థిక పరిస్థితిని గమనించి మెడిసిన్ చదువుకై సహాయం చేయాలని కోరుచున్నది. ఈనెల 25న ఫీజు పే చేసి కాలేజీలో సర్టిఫికెట్స్ అందచేసి రిపోర్టు చేయాలని తెలిపారు. కావున దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. సహాయం చేయదలచిన దాతలు 7671839919 నెంబర్‌ను సంప్రదించవలసినదిగా వారు కోరారు.

# స్వర్ణగిరిలో స్వామి వారికి "నవ కలశ అభిషేకం"





భువనగిరి, మేజర్‌న్యూస్ : రోహిణి నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ మదన గోపాల కృష్ణ స్వామి వారికి 'నవ కలశ అభిషేకం'ను ఘనంగా నిర్వహించారు.అనంతరం స్వామి వారిని నవరత్న ఖచిత స్వర్ణాభరణలతో, పరిమ ళ భరిత పుష్పలతో అలంకరించి శ్రీ వారి వైభవోత్సవ మండపంలో అర్చక స్వాములు కల్యాణ మహోత్సవాన్ని కనుల పండు గగా భక్తులు తిలకించారు. స్వర్ణగిరిలో జరుగుతున్న అన్నప్రసాద ఉచిత సేవలో సుమారుగా 3500 మంది భక్తులకుపై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధికార ప్రతినిధిగా సోమారం శంకరయ్య



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని చిన్నరావులపల్లి గ్రామానికి చెందిన సోమారం శంకరయ్యను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రిభువనగిరి జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులైన్నారు. తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ సోమవారం నియామకం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోమారం శంకరయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాలలో అనేక పోరాటాలలో పాల్గొని తెలంగాణ సాధనకు తన వంతు కృషి చేసినందకు తనను గుర్తించి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధికార ప్రతినిధిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షునికి,జిల్లా అధ్యక్షులు క్రిస్టఫర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

### పోచంపల్లి ఎస్ఐ కె.భాస్కర్ రెడ్డి




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని ఎస్ఐ కే.భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారము భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో మత్తు పదార్థాలు నిర్మూలనలో యువత పాత్రపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ సైబర్ నేరాలపట్ల, చైన్ స్నాచింగ్ పట్ల అప్రమత్తంగా ఉండి 100 నెంబర్‌కి డయల్ చేయాలని తెలిపారు. అపరిచిత వ్యక్తులకు ఓటీపీ, పాస్వర్డు చెప్పొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, రాజశేఖర్, శేఖర్, జగన్, వెంకటేష్, ప్రజలు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో శ్రీరామ్ మెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. ఆ తర్వాత నిర్వహించిన సమావేశంలో పాల్గొని అమరవీరులకోసం మౌనం పాటించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శ్రీరామ్ మెస్ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.





# ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



బీబీనగర్, మేజర్‌న్యూస్ : దేశానికి అన్నంపెట్టే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కోనుగోలు ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతోందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అన్నంపట్ల, ఎర్రబెట్టితండా, బ్రాహ్మణపల్లి, చిన్నరావులపల్లి, భట్టుగూడెం, పెద్దపలుగుతండా గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తగు ఏర్పాటు చేపట్టాలని అధికారులకు సూచించారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, వరి పంట దాదాపు కొనుగోలు కేంద్రాలకు వచ్చాయని తేమ శాతాన్ని సరి చూసుకొని కొనుగోలు చేపట్టాలని అన్నారు. సన్న రకం ధాన్యన్ని ఎన్ని క్వింటాళ్లు పండించిన ప్రభుత్వం కొనుగోలు చేయడానికి సిద్దంగా ఉందని క్వింటాలుకు 500 బోసన్ కూడా ఇస్తుందని తెలిపారు.బస్తాకు 41 కిలోలు మాత్రమే తూకం వేయాలని,గత ప్రభుత్వం బస్తాకు 42కిలోల తూకం వేసి రైతులను మోసం చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని పెర్కొన్నారు.రైతులు దళారులకు ధాన్యన్ని అమ్మి మోసపోవద్దని,నాణ్యతతో తీసుకవచ్చిన ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని అన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటి డైరెక్టర్ కొలిచెలిమే శ్యామ్, మండల స్పెషల్ ఆఫీసర్ సుభాషిని, తహసీల్దార్ శ్రీధర్,ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వరరావు, ఎఓ పద్మ, ఎపీఎం శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, మాజీ జెడ్పిటీసీ సందిగారి బస్వయ్య, నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, చెరుకు అచ్చయ్య గౌడ్, బండారు ఆగమయ్య గౌడ్, తూపల్లి కొండల్ రెడ్డి, దండెం ప్రభాకర్, మన్నె బాల్‌రాజు, బద్దం వాసుదేవ రెడ్డి, రాజేందర్ నాయక్, గోపి నాయక్, కొలిచెలిమే కృష్ణ రెడ్డి, ఆముదాల పాండు, పాల భాస్కర్, కొలను నిఖిల్ రెడ్డి, సహకార సంఘం బ్యాంక్ డైరెక్టర్లు, సీసీలు, వీఓలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం లోనీ కార్తికేయ కాటన్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన సంబధిత శాఖ అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్ట పడి పండించిన పత్తిని దళారులకు అమ్ముకొని నష్ట పోవద్దన్నారు. రైతులకు న్యాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు వద్ద మాత్రమే పత్తిని తీసుకువచ్చి రైతులు మద్దతు ధర పొందాలన్నారు. ప్రభుత్వం సూచించన విధంగా పత్తిలో తేమ శాతం 8 నుంచి 12 శాతానికి మించకుండా రైతులు చూసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద సీసీఐ సిబ్బంది ఎప్పటికప్పుడు తేమ శాతం సరి చూసుకొని తొందరగా దిగుమతి అయ్యే విధంగా చూడాలన్నారు. వర్షాభావ పరిస్థితుల వలన రైతులకు నష్టం జరగ కుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, ఓబీసీ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్, తాజా మాజీ ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్, మాజీ ఎంపీపీ పొలగొని సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, యాదవ సంఘం మండల అధ్యక్షుడు సాగర్ల లింగ స్వామీ, మాజీ సర్పంచులు మీర్యాల వెంకన్న, పగిల్ల భిక్షం, జాల వెంకన్న, బొల్లం వెంకన్న యాదవ్, కుంభం యాదగిరి రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి మదగోని నరసింహా గౌడ్, ఆర్ఐ సట్టు నాగరాజు, బీసం గంగరాజు, యాదయ్య, దుబ్బ ప్రభాకర్ పాల్గొన్నారు.



**నూతనకల్ :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను




రైతులు సద్వినియోగం చేసుకో వాలని పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రములో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధరను కల్పించడంతోపాటు, సన్న రకం వడ్లకు అదనంగా క్వింటాకు 500 రూపాయల చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందని, నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు తీగల గిరిధర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, మండల కాంగ్రెస్ నాయకులు చురకంటి చంద్రారెడ్డి, బద్దం ప్రశాంత్ రెడ్డి, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండ :** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో సోమవారం భువనగిరి



శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని నేరుగా తమ ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలని అంతేకాకుండా ధాన్యం ఏ గ్రేడ్ వచ్చే విధంగా చూసుకోవాలని రైతులకు తెలిపారు రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేశారని రాబోయే రోజుల్లో రైతుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య నాయకులు కుంభం విద్యాసాగర్ రెడ్డి భీమా నాయక్ గరిసె రవి కొండూరు భాస్కర్ ఐటిపాముల రవీంద్ర బత్తిని సహదేవ్ వెంకన్న బత్తిని నగేష్ గౌడ్ కొండూరు సాయి ఆదిమూలం సోమేశ్ పాల్గొన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండలంలోని కుర్మేడ్ గ్రామంలో నాఫెడ్ సహకారంతో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేని మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, పిఎసిఎస్ చైర్మన్, డైరెక్టర్లు, పార్టీ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను ప్రభుత్వం అమలు చేస్తుంది. గత ప్రభుత్వం సర్కార్ నిధులు ఇవ్వకుండా వదిలేసిన చాలా పథకాలకు కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత నిధులు విడుదల చేయడం రైతుల సంక్షేమం పై మా చిత్తశుద్ధికి నిదర్శనం. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెట్టుబడి సాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యం. దీనికి అనుగులంగా మంత్రి వర్గ ఉప సంఘం నివేదిక రూపొందిస్తుంది. రాష్ట్ర మంత్రి వర్గ ఉప సంఘం నివేదిక ఇచ్చిన తర్వాతే తెలంగాణలో వచ్చే యాసంగి సీజన్ నుంచి రైతు భరోసా పథకం అమలు చేస్తామని,ఎకరానికి రూ.7500 చొప్పున ఇస్తామని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. రెండు లక్షల వరకు రుణాలుండి నిర్ధారణ కాని రైతు కుటుంబాలను గుర్తించి వారి ఖాతాలో నిధులను జమ చేస్తామన్నారు. వచ్చే సీజన్ నుంచి పంటల భీమా పథకం అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం హయంలో రైతు బంధు కింద కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్, వెంచర్లు, సాగులో లేని భూములకు సైతం దాదాపు రూ.25 వేల కోట్లు ఇచ్చారు. మా ప్రభుత్వం హయంలో కేవలం సాగులో ఉన్న భూములకే రైతు భరోసా నిధులు జమ చేస్తాం. ఇందు కోసం మంత్రి వర్గ ఉప సంఘం ఏర్పాటు చేశాం.విదివిధానాలు



ఖరారు కాగానే రాబోయే పంట సీజన్ నుంచి రైతుల ఖాతాలో పంట సాయం వేస్తాం. ఆర్థిక వెస్నుబాటు లేకపోయినా రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రుణ మాఫీ చేశాం. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జయిని. యాదగిరి రావు, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, మాజి ఎంపీపీ. కొండూరు భవాని పవన్ కుమార్, మాజి జడ్పిటిసి హరి నాయక్, మాస భాస్కర్, మాజి సర్పంచ్. ముచ్చర్ల. గిరి, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, కొండల్ యాదవ్, సదనదన్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటయ్య, దేవరకొండ ఏడి. శ్రీ లక్ష్మి, చింతపల్లి మండల వ్యవసాయ అధికారిని శ్రావణి కుమారి,మల్లేష్, తహిసిల్దార్ రమాకాంత్ శర్మ, ఎంపీడీవో సుజాత, ఆర్ ఐ.సునీత, ఏఈఓ నర్సింహా, బేసిక్ సంస్థ సంగమేశ్వర్ రావు, కురుమేడు మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, పలువురు ప్రజప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**నేరడుగొమ్ము :** నేరడుగొమ్ము మండల పరిధిలోని పేర్వాల గ్రామంలో ఏర్పాటు





చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం ఎమ్మెల్యే ని పిఎసిఎస్ చైర్మన్,డైరెక్టర్లు శాలువాతో సత్కరించారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మోసాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని,కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే బాలు నాయక్ హెచ్చరించారు. రైతును రాజును చేయాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడుతుందని తెలిపారు. రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడంతో పాటు సన్నధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించి రైతు పక్షపాతిగా సీఎం రేవంత్ రెడ్డి రైతులకు అండగా నిలిచారని తెలిపారు.ప్రభుత్వం ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి సరైన మద్దతు ధర ఉంటుందని అన్నారు. నాణ్యత లోపం పేరుతో రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.రైతు పండించిన ఏ గ్రేడు ధాన్యానికి 2320,సీ గ్రేడు ధాన్యానికి 2300 ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుందని తెలిపారు.తేమశాతం 17 వరకు ఉండాలని,కల్లాల వద్దే ధాన్యాన్ని ఆరబెట్టి, తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. కాంట అయిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లతో గత ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, జాల నర్సింహా రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గిరి యాదగిరి గౌడ్, గడ్డం వెంకటయ్య యాదవ్, కేతావత్ రమేష్ నాయక్, మేడ సైదులు, యువజన విభాగ నాయకులు సుజీత్, కేతావత్ సుభాష్ నాయక్, తహసీల్దార్ శ్రీరాములు, ఎంపిడిఓ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగిన భార్యాభర్తలు



గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం మోసంగి గ్రామానికి చెందిన బడుగుల వెంకటయ్య (48) బడుగుల జ్యోతి ఇద్దరు భార్యాభర్తలు పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం, భర్తవెంకటయ్య మృతి, భార్య పరిస్థితి విషమంగా ఉంది, నల్గొండ సంకల్ప హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. నాలుగు రోజుల క్రితమే కూతురు పెళ్లి చేసిన తల్లిదండ్రులు, ఆర్దిక పరిస్థితులు బాగా లేక ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం.

# లయన్ గుడిగంటల రాములుని సన్మానించిన డాక్టర్ చెన్న కిష్టయ్య



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : లయన్ క్లబ్ ఆఫ్ మీర్పేట్ హైదరాబాద్ నందు ఎమ్మెస్ రెడ్డి లైన్స్ హాస్పిటల్ గత 23 సంవత్సరాలుగా 70 వేలకు పైగా కంటి ఆపరేషన్లు ఐదు లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు చాటర్ నెంబర్ లయన్ గుడిగంటల రాములు తెలిపారు ఈనెల 14వ తేదీన సిద్దిపేట జిల్లా నర్సాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి నలుగురు అమ్మాయిలకు ఎంబీబీఎస్ సీటు రావడంతో వారు తమ కూతుర్లను చదివించలేని స్థితిలో ఉన్నారని తెలుసుకున్న గుడి గంటల రాములు అక్కడికి వెళ్లి వారి చిన్న ఇద్దరి కుమార్తెలను ఐదు సంవత్సరాల ఖర్చు మొత్తం భరిస్తానని ఒప్పుకొని ఒక సంవత్సరానికి ఒక లక్ష ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తను వయస్సులో ఉన్నాను కాబట్టి తన తదనంతరం మిగతా నాలుగు సంవత్సరాలకు ఇట్టి చదువు బాధ్యతను తమ కుమారుడైన గుడి గంటల నవీన్ యూఎస్ఏకు ఫోన్ చేసి బాధ్యతను అప్పగించారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న లయన్ డాక్టర్ అంబటి చెన్న కృష్ణయ్య ఆదివారం మీర్పేట్ లయన్స్ ఎమ్మెస్ రెడ్డి హాస్పిటల్‌లో గుడి గంటల రాములుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్, కోశాధికారి నారాయణరావు, జిల్లా లయన్ కృష్ణ ప్రసాద్, లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు, చాటర్ మెంబర్స్, లైన్స్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యర్రంశెట్టి అంజయ్య మృతి కాంగ్రెస్‌కి తీరని లోటు

## – మాజీ మంత్రి దామోదర్ రెడ్డి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : యర్రంశెట్టి అంజయ్య మృతి కాంగ్రెస్ కు తీరని లోటని మాజీ మంత్రి, కాంగ్రెస్ నియోజక వర్గ ఇంచార్జి దామోదర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని భక్తలాపురం గ్రామానికి చెందిన యర్రంశెట్టి అంజయ్య ఆదివారం మరణించగా అంజయ్య పార్థివ దేహంపై సోమవారం కాంగ్రెస్ జెండా కప్పి, పూల మాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంజయ్య పార్టీ కార్యక్రమాలలో చాలా చురుకుగా పాల్గొనే వారని పెద్ద, చిన్నలతో అందరితో మమేకమై చాలా ఆప్యాయతతో ఉండేవారని ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని వారన్నారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ మంత్రి ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, టిపిసిసి కార్యదర్శి తూముల భుజంగరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తూముల సురేష్ రావు, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిహెచ్సిలో జన ఆరోగ్య సమితి సమావేశం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం జన ఆరోగ్య సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు హాజరయి పేషంట్స్ కు వాష్ రూం లు, త్రాగునీటి వసతి, పిహెచ్సికి కావలసిన మౌలిక సదుపాయములు ఇంటర్ నెట్ సౌకర్యము ఉపకేంద్రాల భవనాల నిర్మాణములలో జరుగుతున్న జాప్యం గురించి, ఉప కేంద్రాలలో ఉన్న నీటి సమస్య గురించి, కరెంట్ కనెక్షన్ సమస్య గురించి, పిహెచ్సికి ఒక వాహనము మంజూరు గురించి చర్చించారు. అనంతరం గతంలో ఆమోదించిన తీర్మానాలనే మళ్ళీ తీర్మానించారు. ఈ సమావేశంలో మండల వైద్యాధికారి స్రవంతి, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఏంఈఓ రవి, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు అనిఫా, స్వప్న, స్టాఫ్ నర్స్ చంద్రలేఖ, హెచ్ఈఓ చంద్రశేఖర్ రాజు, పిహెచ్ఎన్ శశిరేఖ, సూపర్ వైజర్ సైదయ్య, ఏఎన్ఎం వీరమ్మ పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ఏర్పాటు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో కాలువ నుండి చెరువులోకి వెళ్లే డిస్ట్రిబ్యూటర్ పాయింటును కాంగ్రెస్ నాయకులు సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరిక మేరకు మేరకు ఈ చర్య వలన సుమారు యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం సైదాపురం మాసాయిపేట మైలార్‌గూడెం రామాజీపేట తాళ్లగూడెం గ్రామాల వరకు చెరువులు నింపే అవకాశం ఉన్నందుకు ఈ డిస్ట్రిబ్యూషన్ పాయింట్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు రాజారాం నాయక్ పాల్గొన్నారు.

# గ్రంధాలయ చైర్మన్‌కు సన్మానం

కోదాడ, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా ఎన్నికైన వంగవీటి రామారావును గణపవరం గ్రామ కాంగ్రెస్ నాయకులు సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండి చిన కోటయ్య,గణపవరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యం పాల్గొన్నారు.



### ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలు అందించడంలో

# నిర్లక్ష్యం వహిస్తే సహించం

## నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడలోని 100 పడకల ఆసుపత్రిని ఎమ్మెల్యే పద్మావతమ్మ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అన్ని పరిసరాలను పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులను వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. వైద్యం నుండి వైద్య సిబ్బంది నుండి ఏవైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని కోరారు. అనంతరం జరిగిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఇలాంటి ఇబ్బంది కలక్కుండా వైద్యం అందించాలని సూచించారు. ఫిర్యాదులు వస్తే సహించమని హెచ్చరించారు. ఆస్పత్రిలో ఏమైనా సమస్యలు ఉంటే అతను దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ దశరథ్ నాయక్, పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్లు వైద్యులు పాల్గొన్నారు.

***నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన***

నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ భవనానికి అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రత్నవరం బృందావనం గ్రామాలలో దాన్ని కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. నేను కూడా మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# దోసపాటి లక్ష్మయ్య దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న సైదులు యాదవ్



మోతే, మేజర్‌న్యూస్ : టిఆర్ఎస్(వి) మండల అధ్యక్షులు దోసపాటి నరేష్ తండ్రి దోసపాటి లక్ష్మయ్య దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్. పిఆర్ఎంఈఏ జిల్లా అధ్యక్షులు పంతిని శ్రీధర్ నాయుడు పాల్గొని దోసపాటి లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు ఇండ్ల కృష్ణ, ఉప్పల మధు యాదవ్ యూత్ అధ్యక్షులు జాని పాషా, బత్యం నవీన్, రామ్, మధు, సోషల్ మీడియా మండల అధ్యక్షులు బోర్ర సతీష్, కాంపాటి వెంకన్న,బానోత్ దేవుల, బాలాజీ, గురిజాల మల్సూర్, నవీన్, వినోద్,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పట్టుబడ్డ మద్యం ధ్వంసం

గరిడేపల్లి : ఎన్నికల్లో పట్టుబడ్డ మద్యాన్ని ధ్వంసం చేసినట్లు ఎస్సై చలకంటి నరేష్ తెలిపారు. గత అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో 48 కేసులలో పట్టుబడిన మద్యం, నాటు సారాయిని ఎక్సైజ్ ఎస్పీ అనుమతితో హుజూర్నగర్ ఎక్సైజ్ ఎస్ ఐ వెన్నెల ఆధ్వర్యంలో సోమవారం పోలీసు స్టేషన్ లో ధ్వంసం చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మోతే, మేజర్‌న్యూస్ : మండలానికి చెందిన 15 మందికి సీఎంఆర్ఎఫ్(చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్) చెక్కులు అందజేయడం జరిగింది. ఆదివారం కోదాడ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి చేతుల మీదుగా క్యాంప్ ఆఫీస్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మోతే మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ బిల్లు వెంటనే విడుదల చేయాలి

### తపస్ జిల్లా అధ్యక్షులు ఇరుగు శ్రీరాం




నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ, ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, డి.ఏ,పిఆర్సిలను వెంటనే ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నల్గొండ జిల్లా శాఖ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యలపై ఉద్యమ కార్యాచరణ ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష ధర్నా పోస్టర్ను స్థానిక తపస్ కార్యాలయంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అలుగువెల్లి పాపిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఇరుగు శ్రీరామ్ సంయుక్తంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఇరుగు శ్రీరామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది గడుస్తున్న ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు ఇప్పటివరకు చెల్లించలేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తక్షణమే డిఏ చెల్లిస్తానని ఇంతవరకు ఒక్కడిఏ కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు ధర్మబద్ధంగా రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు నివేదన చేసినప్పటికీ కనీస స్పందన లేకపోవడంతోనే తపస్సు పాఠశాల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమకారు చరణ రూపొందించింది అని తెలిపారు. ఈనెల 22న పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన, 28న అన్ని మండల తాసిల్దార్ కార్యాలయాల్లో తాసిల్దార్లకి వినతి పత్రాలు ఇవ్వాలని, నవంబర్ 5న జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా జరపాలని ,నిర్ణయించడం జరిగింది చివరగా నవంబర్ 23 ఉపాధ్యాయ ధర్నా ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష పేరిట చలో  ఇందిరా పార్క్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో రేణిగుంట రాజశేఖర్ మిర్యాల మురళి ,శ్రీనివాస్ ,వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి

# 10 వేల రూపాయల ఆర్థిక సహాయం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని బోగారం గ్రామంలో గ్రామానికి చెందిన గెంటియాలా వెంకటేష్ వయసు 39 సంవత్సరాలు  అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు, విషయం తెలుసుకున్న బోగారం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కాంగ్రెస్ జిల్లా నాయకులు కూనూరు సాయి కుమార్ గౌడ్, వెంకటేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపి , కూనూరు సాయి కుమార్ గౌడ్10 వేలు రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి ఎల్లవేళలా కష్టసుఖాలు ఆదుకుంటామని, కూనూరు సాయి కుమార్ గౌడ్ భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో రాపోలు బలరాం, జెల్లా దత్తాద్రి, రచ్చ ఆనంద్, కోడి పాండు నాద్, జెల్లా శ్రీనివాస్, వనం సిద్దేశ్వర్, నేరటి రమేష్, రాపోలు రాజు, కునూరు నవీన్, కునూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు విద్యార్థులు విప్లవంనకు నాంది




నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : పి.డి.ఎస్.యూ 50 వసంతాల సందర్భంగా నల్లగొండలో పి.డి.ఎస్.యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇందూరు సాగర్ అధ్యక్షతన అర్ధ శతాబ్దోత్సవ సభ అంబెడ్కర్ భవన్‌లో జరిగింది.ఈ సభకు ముందుగా డి.ఈ.ఓ ఆఫీస్ నుండి ప్రకాశం బజార్ మీదుగా భారీగా విద్యార్థి ప్రదర్శన నిర్వహిం చడం జరిగింది. అనంతరం అంబెడ్కర్ భవన్‌లో నిర్వహించిన పి.డి.ఎస్.యూ అర్ధ శతాబ్దోత్సవ సభలో పి.డి.ఎస్.యూ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు కె.పర్వతాలు, సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ 1974లో చారిత్రాత్మక అవసరంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆవిర్భవించింది అన్నారు. కమ్యూనిస్టులు ఆంధ్ర జన సంఘం లేకపోతే ఆంధ్ర మహాసభ లేదన్నారు వారి ఉద్యమాల్ని పల్లెటూర్లలో ప్రజలను చైతన్య పరిచయాన్ని చెప్పారు. పిడిఎస్యులో ఉస్మానియా యూనివర్సిటీలో ఫిజిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించి విద్యార్థి విప్లవాలకు అరుణ తారగా నిలిచిన కామ్రేడ్ జార్జి రెడ్డి ఆశయాలను సాధించాలన్నారు. విద్యార్థి అంటే కేవలం విద్యార్థి కాదని సమాజం మొత్తం విద్యార్థితో ముడిపడి ఉంటుందన్నారు శ్రీ శ్రీ, చరబండ రాజు విప్లవ గేయాలను స్మరించారు. నూతన మానవ పరిణామ క్రమం జరగాలంటే కాగే నెత్తుటితోనే సాధ్యమవుతుందన్నారు. నల్లగొండ జిల్లా ప్రగతిశీల ప్రజాస్వామ్య భావజాలానికి పురుడు పోసిందన్నారు. పి.డి.ఎస్.యూ మాజీ పూర్వ విద్యార్థి నాయకులు గూడూరు జానకి రాం రెడ్డి, చింతమల్ల గురూజీ,జ్వాల వెంకటేశ్వర్లు, వైద్యులు సత్యనారాయణ, పి.డి.ఎస్.యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబొయిన కిరణ్, తదితరులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ గెరిల్లా రైతాంగ పోరాట స్ఫూర్తితో, నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాల ప్రేరణతో 1972లో ఉస్మానియా యూనివర్సిటీలో విప్లవ విద్యార్థి నాయకుడు జార్జిరెడ్డి నేతృత్వంలో పిడిఎస్‌యు పురుడుపోసుకొని 74లో జె.సి.ఎస్ ప్రసాద్ నాయకత్వం లో పీడీస్ యుగా ఆర్భవించి నేటికి 50 వసంతాలు పూర్తి చేసుంటున్న  పీడీస్ యు ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు విద్యార్థి సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించిందన్నారు. సామ్రాజ్యవాద, బడా పెట్టుబడిదారీ, అగ్రకుల బ్రాహ్మణ సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడిందని అన్నారు. అర్థవలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థ స్థానంలో నూతన ప్రజాస్వామిక విప్లవ వ్యవస్థ నిర్మాణం కోసం బలమైన విప్లవ విద్యార్థి ఉద్యమాలను నడిపిందని అన్నారు. శాస్త్రీయ విద్య సాధనే లక్ష్యం గా విద్యార్థులను కూడా గట్టిందని అన్నారు. దోపిడీ, పీడన అసమానతలు,కులం,మతం  లేని సమాజంకై ఉద్యమించినదని అన్నారు. అభివృద్ధి ముసుగులో దోపిడీ పాలకవర్గాలు సాగించిన విధ్వంసకర విధానాలను పీడీస్ యు ఎడగట్టిందని ఈ క్రమంలోనే అనేక మంది జార్జిరెడ్డి, జే.సీ.ఎస్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, రంగవల్లి,మారోజు వీరన్న, చేరాలు,వరహాలు, కోలా శంకర్ లాంటి ఎందరో మెరికల్లాంటి విద్యార్థి యువ రత్నాలను కోల్పోయిందని అన్నారు. ఎన్ని నిర్బంధాలు, దాడులు, రాజ్య హింస పెరిగినప్పటికి అడుగడుగునా రక్త మడుగు, పీడీస్ యు ముందడుగు అనే నినాదాలతో మరింత ఉద్యమాన్ని పదునెక్కించారని అన్నారు. దేశంలో కుల,మత అంతరాలు పోవాలని, దోపిడిలేని సమాజం రావాలని పీడీస్ యు పోరాడుతున్నదని అందులో భాగంగానే పీడీస్ యు సంస్థ కు 50 ఏండ్లు నిండాయని అందులో భాగంగానే అర్ధ శతాబ్ది ఉత్సావాలను సెప్టెంబర్ 15 నుండి 24 వరకు పీడీస్‌యు పిలుపునిచ్చిందని అందులో భాగంగా అక్టోబర్, అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో పెద్దఎత్తున సభలు జరుగుతాయని ఈసభలకు పిడిఎస్‌యు పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, సానుభూతి పరులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సభలో పి.డి.ఎస్.యూ నాయకులు పుల్లూరు సింహాద్రి, భారత్, రాష్ట్ర నాయకులు చందర్ రావ్.పి.వై.ఎల్ జిల్లా కార్యదర్శి బి.వి చారి, రాష్ట్ర కోశాధికారి డి.రవి. టీఎస్‌యు జిల్లా అధ్యక్షుడు కొండేటి మురళి, వెంకట్, గుండు నగేష్, వెంకటేశ్వర్లు, అనిల్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా 23న బిజెపి శ్రేణులు రావాలి

రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేటలో ఏర్పాటు చేయానున్న అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా 23 జరిగే ప్రజా అభిప్రాయ సేకరణలో  బిజెపి పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ పాల్గొని, విజయవంతం చేయాలని, కలుషితమైన  కాలుష్యాన్ని వెదజల్లే సిమెంట్ ఫ్యాక్టరీ మన మండలంలో అవసరం లేదని ముక్తకంఠంతో వ్యతిరేకించవలసిన అవసరం ఉందని, బిజెపి నకిరేకల్ అసెంబ్లీ కో కన్వీనర్ మాదూరి ప్రభాకర్ రావు, బిజెపి మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి లోకేష్ గౌడ్ ఆర్థిక సహాయం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కొండూరు ఫీల్డ్ అసిస్టెంట్ జరుపుల బిచ్చనాయక్ కుటుంబానికి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వీరమల్ల లోకేష్ గౌడ్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుడిది పేద కుటుంబం ఫీల్డ్ అసిస్టెంట్‌గా ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. పెద్దదిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి వెళ్లిపోయింది. ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేస్తానని అంతేకాకుండా మృతుడి కుమారుడికి కుమార్తెకు చదువు కోసం భవిష్యత్తులో సహాయ సహకారాలు అందజేస్తానని లోకేష్ గౌడ్ తెలిపారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న కొండూరు ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం బిచ్చనాయక్ భార్యకు ఇవ్వాలని ఆయన సందర్భంగా ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రాజేందర్‌నాయక్, బోయపల్లి శ్రీరాములు గౌడ్, భీమ్లానాయక్ ఉన్నారు.

# ట్రైబల్ టీచర్ అసోసియేషన్ నూతన కమిటీలు ఎన్నిక




మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశం హైదరాబాదులోని ఇంజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదావత్ లచ్చిరాం అధ్యక్షతన ఆదివారం  నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు హరికిషన్ చౌహన్ హాజరయ్యారు. ఈ సమావేశంలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా ఉదావత్ లచ్చిరామ్ నాయక్, జాయింట్ సెక్రటరీగా సభావత్ వెంకట్ కుమార్ నాయక్‌లను ఎన్నుకున్నారు. అనంతరం లచ్చిరాంనాయక్ మాట్లాడుతూ దీపావళికి ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న డీఎలను మంజూరు చేయాలని, నూతన పిఆర్సిని ప్రకటిం చాలని, జీవో నెంబర్ 29ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్ర మంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజేష్, ప్రధాన కార్యదర్శి రవీందర్, అడ్వైజర్ శ్రీనివాస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఎలక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ రాథోడ్ పాల్గొన్నారు.

# అన్నదానంతో ఆత్మ సంతృప్తి

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : అన్నదానంతో ఆత్మ సంతృప్తి కలుగుతుందని బిఆర్ఎస్ నాయకులు మీసాల లింగయ్య అన్నారు. మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో తన సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని అన్నారం అయ్యప్ప దేవాలయంలోని స్వాములకు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసే అవకాశం దక్కడం చాలా సంతోషంగా ఉందని, ఆ అయ్యప్ప ఆశీర్వాదాలు తమ కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలదారులు లింగయ్య కుటుంబ సభ్యులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో మాలధారణ సభ్యులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని మగ్దుంపల్లి, గొల్లగూడెం, రావిపహాడ్, మాధారం, నీలతండా గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, ఏఈఓ ఉమామహేశ్వరి, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని మాల్ వెంకటేశ్వర నగర్ స్థానిక రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులు శివాలయములో అభిషేకాలు నిర్వహించారు. మాల్ మార్కెటుకు చెందిన గోల్డెన్ బేకరీ యజమాని శ్రీనివాస్ కుమారుడు అఖిలేష్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా శివాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పూజారి శ్రీకాంత్ శర్మ, పాండియన్ భక్తులు తదితరులు ఉన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

## - కలెక్టర్ హనుమంత్ కే.జండగే



భువనగిరి కలెక్టరేట్, మేజర్ న్యూస్ ః ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమములో ప్రజల నుండి వస్తున్న సమస్యలను సంబందిత అధికారులు త్వరిత గతిన పరిష్కరించాలని అదికారులను ఆదేశించారు కలెక్టర్ హనుమంత్ కే.జండగే. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు 61.అందులో రెవిన్యూ నుండి-42,జిల్లా పంచాయితి శాఖ-5, మున్సిపాలిటి-4, జిల్లా ఎంప్లాయిమెంట్-3, డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలిష్, మైనార్టీ, ఆర్‌టిసి, సంక్షేమ శాఖ నుండి ఒక్కొక్కటి చొప్పున వచ్చినాయి. వాటిని తొందరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ది అధికారి నాగిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# ఎవరు అడ్డుపడిన మూసి ప్రక్షాళన ఆగదు

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**నల్గొండ జిల్లా బ్యూరో**

ఎవరు అడ్డుపడిన మూసీ నది ప్రక్షాళన ఆగదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా టోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం అయన నల్గొండ జిల్లా, మాడుగులపల్లి మండల కేంద్రంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం మూసి ప్రక్షాళనకు నడుం బిగించగా ప్రతిపక్షాలు అనవసరంగా అడ్డు పడుతున్నాయని అన్నారు. అయినప్పటికీ మూసీ నదిని ప్రక్షాళన చేసి తీరుతామని తెలిపారు. మాడుగుల పల్లి మండల కేంద్రంలో కోటి రూపాయలతో తహసిల్దార్, పోలీస్ స్టేషన్, ఎంపిడిఓ కార్యాలయాలను ఒక్కొక్కటి ఒక ఎకరం స్థలములో నిర్మిస్తామని, అధునాతన సౌకర్యాలతో అన్ని హంగులతో ల్యాండ్ స్కేప్, గార్డెన్ లు ఏర్పాటు చేసి ప్రజలకు, ఉద్యోగులకు అనుకూలంగా ఉండేలా నిర్మాణం చేపడతామని చెప్పారు. అవసరమైతే మరిన్ని ప్రత్యేక ఫండ్స్ మంజూరు చేయించి పై మూడు కార్యాలయాలను పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల కన్నా తక్కువ వచ్చేవారికి జీరో విద్యుత్, 500 రూపాయలకు ఎల్పిజి గ్యాస్ కనెక్షన్, 2 లక్షల లోపు రుణాలు ఉన్న వారికి 18 వేల కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందని, డిసెంబర్ 7 లేదా 9న 2 లక్షల కన్నా పైన రుణాలు ఉన్న రైతుల రుణమాఫీ చేస్తామని చెప్పారు. నాలుగు కోట్ల రూపాయలతో చెరువుపల్లి, తిప్పర్తి రోడ్డును మంజూరు చేయడం జరిగిందని, అదేవిధంగా ఇందుగుల, తిరుమర్తి, మామిడాల, నకిరేకల్ రహదారి పనులు 60 కోట్లతో మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. కురుమర్తి నుండి సూర్యాపేటకు డబుల్ రోడ్డు వేయనున్నామని త్వరలోనే ఈ రోడ్డు మంజూరు చేస్తామని తెలిపారు. మాడుగుల పల్లికి 75 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ ఇండ్లన్నింటిని పేదలకు ఇవ్వాలని తెలిపారు. ఏ ఎమ్ ఆర్ పి కాలువల ద్వారా ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించాలన్న ఉద్దేశంతో తన సొంత నిధులు ఖర్చు చేసి కాలువల్లో పూడిక తీత, ముళ్ళపొదలతొలగింపు, చెట్ల తొలగింపు చేపట్టడం జరిగిందని అన్నారు. నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు చేపట్టిన ఎస్ఎల్బి సి సొరంగం పనులను అనుకున్న సమయంలో పూర్తి చేయడమే తన లక్ష్యమని మంత్రి వెల్లడించారు. నల్గొండ ఇంచార్జ్ ఆర్డిఓ శ్రీదేవి, డిపిఓ మురళి, ఆర్అండ్‌బిఎస్ ఈ సత్యనారాయణ రెడ్డి, డిఈ గణేష్, మండల తహసిల్దార్, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి కాసిం, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి గ్రామ శివారులో ఉన్న నల్లకుంట చెరువు నుండి కాల్వలకు వెళ్లే నీటి మోటార్లకు స్విచ్ ఆన్ చేశారు. అంతేకాక కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.

# జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా వడ్లను వెంటనే కొనుగోలు చేయాలి

## - జగన్‌మోహన్ రెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లా మరియు రాష్ట్ర వ్యాప్తంగ రైతుల పండించిన వడ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కాలయాపన చేయకుండ కొనుగోలు చేయాలని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్ రెడ్డి డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యలయంలో మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి అద్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గోని మాటలాడుతు రైతులు వడ్లు పండించి కళ్లాల వద్ద కుప్పలు కుప్పలుగా రాసులు పోసి నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కొనడంలేదు అని ఆవేదన వ్యక్త పరిచినారు. పార్టీలు మారిన రైతుల రాతలు మారడంలేదు అని అన్నారు. నేటికి ఐకెపి సెంటర్లు కూడ నెలకోల్పలేదు అని అన్నారు. ఇకనైన వెంటనే ప్రభుత్వం ఐకెపి సెంటర్లను నెలకొల్పి వడ్లను కొనుగోలు చేయకపోతే రైతులతో కలసి కలెక్టర్ కార్యలయంను దిగ్బందం చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల ముందు రైతులకు 500 రూపాయాలను బోనస్‌గా ఇస్తామని చెప్పి దానిని అమలు చేయడంలేదు అని అన్నారు. నేటికి రైతులకు పూర్తిగా రూణమాఫీ కాలేదు అని తెల్పారు. ఆరు గ్యారంటిలను కూడ అమలు చేయడంలేదు అని తెల్పారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ పట్నం శ్రీనివాస్, ప్రదాన కార్యదర్శి కాళ భైరవ తదితరులు పాల్గోన్నారు.

# భార్గవ్ మినరల్స్ మెన్ పై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

## అడ్డుకున్న రెడ్లరేపాక గ్రామస్తులు

## నిలిచిపోయిన ప్రజాభిప్రాయ సేకరణ




వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామ పరిధిలో గల మణిగండ్ల గుట్ట కోసం భార్గవ మినరల్స్ వారు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్న క్వార్జ్ మైన్ పై సోమవారం అడిషనల్ కలెక్టర్ బెన్ షాలోమి కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సంగీత ఆధ్వర్యంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పర్యావరణ పరిరక్షణ వేత్తలు తమ అభిప్రాయాలు తెలియజేస్తుండగా క్వార్జ్ మైన్ ఏర్పాటు చేసే ప్రాంతం తమ రెడ్ల రేపాక గ్రామం పరిధిలో ఉందని తమకు తప్పుడు సమాచారం అందించి తమకు తెలియకుండా గుట్ట ప్రాంతంలో గ్రామస్తులు లేకుండా ప్రజాభిప్రాయాన్ని సేకరణ సరైంది కాదని వందలాది మంది గ్రామస్తులు అక్కడికి చేరుకొని ప్రజాభిప్రాయ సేకరణ అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు గందరగోళం నెలకొనగా అధికారులు, పోలీసులు కలగజేసుకొని ప్రజాభిప్రాయ సేకరణ నిలిపివేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ పరిధిలో గల మణిగండ్ల గుట్టపై క్వార్జ్ మైన్ ఏర్పాట్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని దీంతో పర్యావరణకు ముప్పు వాటిల్లుతుందని గొర్రెల పెంపకం దారులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని అరుదైన వృక్ష, జంతు జాతులు అంతరించిపోయే ప్రమాదం ఉందని కావున ఇక్కడ క్వార్జ్ మైన్ ఏర్పాటు చేయవద్దని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. క్వార్జ్ మైన్ పై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ వద్ద చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి, రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు, వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బెటాలియన్‌తో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాశం సత్తిరెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, మాదా శంకర్ గౌడ్, నోముల మల్లేష్ యాదవ్, దేశబోయిన సూర్యనారాయణతో పాటు వందలాది మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవ ర్యాలీ నిర్వహించిన ఎస్ఐ



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : సోమవారం పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పౌరులు పోలీస్ సిబ్బంది ఎస్సై నరేష్ పాల్గొన్నారు.

## డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో

# 39వ గనుల భద్రతా వారోత్సవాలు



పాలకవీడు, మేజర్‌న్యూస్ : పాలకవీడు మండలం, భవానిపురం సున్నపురాయి గని " డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం"లో "సమీకృత భద్రతా సంస్క్రతి ద్వారా హాని నివారణ" అనే నినాదంతో తేది : 21.10.2024 నుండి 26.10.2024 వరకు వారం రోజుల పాటు నిర్వహించే " 39 వ గనుల భద్రతా వారోత్సవాలను" పురస్కరించుకొని సోమవారం సంస్థ వైస్ ప్రెసిడెంట్ (వర్క్స్) యస్.శ్రీనివాస రాజు గారు, సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ యస్.నాగ మల్లేశ్వర రావ్ గారు సంయుక్తంగా జెండాను ఆవిష్కరించి, భద్రతా శపథం చేసి గనుల భద్రతా వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 సంవత్సరపు గనుల భద్రతా నినాదం అయిన "సమీకృత భద్రతా సంస్క్రతి ద్వారా హాని నివారణ " గురించి వివరిస్తూ గని ప్రదేశాలలో, వ్యక్తిగత భద్రతా పరికరాలు ధరించటం తో పాటు, అవగాహనతో కూడిన భద్రతా సంస్కృతిని అలవర్చుకోవటం ద్వారా భద్రతా నియమాలను కలసికట్టుగా పాటించి తద్వారా తమ కుటుంబాలకు మాత్రమే కాదు, తమ సంస్థకు మరియు రాబోయే తరాల వారికి, భద్రతతో కూడిన వాతావరణాన్ని అందించి, హానికరమైన సంఘటనలను పూర్తీ స్థాయిలో నివారించే విధంగా ఉండే పనుల జీవన విధానాలతో సమాజానికి స్ఫూర్తిగా మారాలని తెలియజేశారు. ఇట్టి 39వ గనుల భద్రతా వారోత్సవాలలో పాల్గొన్న కార్మికులందరికి డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ యాజమాన్యం వారి తరపున స్వీట్లు పంపిణి చేసి, గని ప్రదేశాలలో అనునిత్యం అనుసరిస్తున్న భద్రతా చర్యల పటిష్టతకై మరిన్ని భద్రతా కార్యక్రమాల కార్యాచరణను రూపకల్పన చేసారు.

# మంచినీటి సహాయకులకు శిక్షణ శిబిరం

రాజాపేట, మేజర్‌న్యూస్ : రాజాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంచినీటి సహాయకుల సోమవారం శిక్షణ శిబిరం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి మిషన్ భగీరథ డీఈ అరుణ కుమారి హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో తాగునీటి సరఫరాకు ఎటువంటి లోటు పాట్లు లేకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.నాగవేణి, ఎంపీ ఓ కిషన్, మిషన్ భగీరథ ఏఈ వెంకటరమణ, అధికారులు సహాయకులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పై దూషణలు మానుకోవాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేస్తున్న వ్యక్తిగత దూషణలు, వ్యంగ్య పదాలు మానుకోవాలని కాంగ్రెస్ జిల్లా మహిళా నాయకురాలు కర్ణ జ్యోతి వీరేశం అన్నారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత పది సంవ త్సరాల బిఆర్ఎస్ పాలనలో మూసినదిని మూసి కాలువగా మార్చారని, మరోసారి బిఆర్ ఎస్ అధికారంలోకి వస్తే ఆ మూసి కాల్వ కూడా కనిపించేది కాదని, దాన్ని కూడా మింగేసేవారని ఆరోపించారు. మూసీ నదిని పరిరక్షించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చేపట్టిన గొప్ప కార్యక్రమాన్ని విమర్శించడం, అడ్డుకోవడం సరికాదన్నారు. ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై బిఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర శిఖర భాగంగా ఉందని, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా, రెండుసార్లు మంత్రిగా ఉన్నటువంటి తమ నాయకుడి పై వ్యక్తిగత దూషణలు చేయడం అమానుషమని, సబబు కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన పదవిని కూడా త్యాగం చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ నుంచి విజయవాడ నేషనల్ హైవే ఆరు వరసల రోడ్డుగా అయ్యిందంటే మంత్రి కృషే నని, నల్గొండ కలెక్టరేట్ భవనం, భువనగిరి ఎయిమ్స్‌తో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినటువంటి మంత్రిపై ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

## గ్రామ, వార్డు సభల ద్వారా

# లబ్ధిదారులను ఎంపిక చేయాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులను గ్రామసభల ద్వారా, మున్సిపాలిటీలో వార్డు సభల ద్వారా ఎంపిక చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నె బోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను డిమాండ్ చేశారు. సోమవారం మోత్కూర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలకు ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 33ను అమలు చేయాలని, కానీ గ్రామాలలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులను మాత్రమే గుట్టు చప్పుడు కాకుండా వారి కార్యకర్తల తోటి కమిటీలు వేసి అధికారులకు పంపుతున్నారని దీనికి అధికారులు పూర్తి బాధ్యత వహించి ఇట్టి కమిటీలను రద్దుచేసి గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతుబంధు మాజీ అధ్యక్షుడు కొండ సోంమల్లు, జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్, దబ్బేటి శైలజ, మండల మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పురుగుల మల్లయ్య, నాయకులు చౌగోని సత్యం గౌడ్, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, నేర్లకంటి మత్స్యగిరి, అన్నందాస్ విద్యాసాగర్, బందెల శ్రీను, పొన్నె బోయిన మత్స్య గిరి, చుక్క అశోక్, యాకూబ్ పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలి


## ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి పాలక వర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే



బాలు నాయక్. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు,రైతులకు ఎప్పటికప్పుడు వివరించాలి అన్నారు. కొత్త వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహా రెడ్డి, పాలకవర్గ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ సెక్రెటరీ కిరణ్ కుమార్, అగ్రికల్చర్ ఏడి శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన డిఎస్ఓ



నకిరేకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని తాటికల్ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చీమలగడ్డ ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని డిఎస్ఓ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్ఓ మాట్లాడుతూ...ప్రభుత్వం సన్నాలకు 500 రూపాయలు బోనస్ యివ్వడం జరుగుతోంది అని, దొడ్డు రకం ధాన్యం 2320 రూపాయలకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది కావున రైతులు అందరూ పండించిన ధాన్యాన్ని పిఏసిఎస్ ,ఐకేపి సెంటర్ల లో మాత్రమే అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు.రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించే అప్పుడు ధాన్యాన్ని ఆరబెట్టుకోని తీసుకురావాలని అన్నారు.లారీల ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని తేమ శాతాన్ని బట్టి వెంటనే కాంటలు పెట్టాలని అన్నారు.మిల్లులకు, మార్కెట్ సెంటర్లకు 10 వేల రూపాయలు తేడా వస్తుంది కావున రైతులు దళారులు,మిల్లర్ల చేతుల్లో మోసపోవద్దు అని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంసిఎస్ హరీష్, డిటిసిఎస్ జ్యోతి, పిసిసి ఇంచార్జీ శీలం నాగరాజు, సిబ్బంది శ్రీను రైతులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు పిఆర్టియు సభ్యత్వం అందజేత

రాజాపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలంలో 2024 డీఎస్సీ ద్వారా నూతన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పిఆర్టియు రాజపేట మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు కుంట్ల అమరేందర్ రెడ్డి సభ్యత్వాలు అందజేసి, సంఘంలో చేర్చుకోవడం జరిగింది.అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పిఆర్టియు శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని. పిఆర్టియు సంఘంలో సభ్యత్వం ఒక వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పరమేష్,శశి కుమార్,రాజపేట మండల శాఖ అధ్యక్షుడు సంపతి సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శి గౌటే బాలరాజు,పాత కోటి మధు,గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

